పత్రికాప్రకటన కాకినాడ, జనవరి 24, 2019.

పరిశ్రమల వ్యాపార అనుకూలత మరియు పర్యవేక్షణ అమలుపై ప్రభుత్వ ఆదేశాల ప్రకారం నెలకొకసారి పారిశ్రామికవేత్తలు, సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించాలని జాయింట్ కలక్టరు ఎ.మల్లిఖార్జున తెలిపారు. గురువారంనాడు కాకినాడ కలక్టరేట్ జాయింట్ కలక్టరు ఛాంబరులో పరిశ్రమలశాఖ జిల్లాస్థాయి అడ్వజరీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలక్టరు మల్లిఖార్జున మాట్లాడుతూ పరిశ్రమలు స్థాపించిన పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారుల నుండి సలహాలు అభిప్రాయాలు స్వీకరించాలన్నారు. వారి ఇబ్బందులపై ఫిర్యాదులు, అర్జీలు స్వీకరించి వాటిని సమగ్రంగా అధ్యయం చేసి పరిశ్రమల శాఖ కమీషనరుకు పంపించాలన్నారు. పరిశ్రమల స్థాపన, నిర్వహణ, రెన్యువల్స్‌కు సంబంధించి కమిటీ సభ్యులను జాయింట్ కలక్టరు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ ఎ.వి.పటేల్, డి.డి.డేవిడ్ సుందర కుమార్, కొకనాడ ఛాంబర్ ఆఫ్ కామర్స్ సెక్రటరీ మంగయ్య పంతులు, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఫ్యాక్టరీస్, ఎ.పి.ఫుడ్ ప్రాసెసింగ్ ట్రాన్స్‌కో తదితర శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

(సమాచార శాఖ చే జారీ)